ప్రజాశక్తి

సోమవారం 7, నవంబర్ 2022 | 5 | అనంతపురం



రాష్ట్ర మహాసభలను జయప్రదంచేయండి



గోడ పత్రికలను విడుదల చేస్తున్న రైతుసంఘం నాయకులు

పెద్దవడుగూరు : 21, 22వతేదీల్లో చిలకలూరిపేటలో నిర్వహించనున్న కౌలు రైతుసంఘం మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దస్తగిరి, చేనేత సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ, మద్దిలేటి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణనారాయణ, కెవిపిఎస్ నాయకులు శ్రీరాములు, పెద్దయ్య, రంగస్వామి, శివకృష్ణ, ఆదినారాయణ, మహమ్మద్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు

మైనార్టీల హక్కులను సాధించుకుందాం

ఆవాజ్ నగర మహాసభల్లో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముస్లిం మైనార్టీల పట్ల బిజెపి అనుసరిస్తున్న విధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని, మైనార్టీల హక్కులు సాధించుకోవడానికి ఐక్యంగా ఉద్యమిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆవాజ్ నగర 2వ మహాసభలు ఆదివారం జిల్లా పరిషత్ డిపిఒ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఆవాజ్ నగర అధ్యక్షుడు మసూద్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభలకు సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు, యుటిఎఫ్ నాయకులు మహమ్మద్ జిలాన్, ముతవల్లి మహమ్మద్ జాఫర్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్ తదితరులు హాజరయ్యారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు ముఖ్య అతిథిగా హాజరై ఆర్ఎస్ఎస్ లోతుపాతులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతకు మునుపు ఆవాజ్ నాయకులు సికిందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదామన్నారు. ముతవల్లి మహ్మద్ జాఫర్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం ఆవాజ్ చేస్తున్న పోరాటాలు అభినందనీయం అన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దామన్నారు. ఆవాజ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు మసూద్, వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమ పథకాల్లో కోతలు విధించడం సరికాదన్నారు. దుల్హన్ పథకం, విద్యా, ఉపాధి పథకాలు అమలు చేయాలన్నారు. మైనార్టీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, మైనార్టీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో ఐక్యంగా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు బాబు, టోపీ హజరత్ గౌస్, శర్మాస్, షానూర్, ముర్తుజ, చాందు, ఫక్ృ, ఎంపీటీసీ రమీజాబీ, ఫాతిమా, వహీదా, రసూల్ బి, ఇస్మాయిల్, రహంతుల్లా, బాషా, అమీర్, ఇర్ఫాన్, బాబ్జాన్, దాదు, జాకీర్‌హుస్సేన్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆవాజ్ నగర కమిటీ ఎన్నిక

ఆవాజ్ నగర 1వ కమిటీ అధ్యక్షులుగా మసూద్, కార్యదర్శిగా వలి, కోశాధికారిగా రహంతుల్లా, ఉపాధ్యక్షులుగా ఎఎం.బాషా, అమీర్, సహాయ కార్యదర్శిగా ఇస్మాయిల్, దాదుతో పాటు 20 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

ఆవాజ్ నగర 2వ కమిటీ అధ్యక్షులుగా నిజాం, కార్యదర్శిగా ఇర్ఫాన్, కోశాధికారిగా మహబూబ్‌బాషా, ఉపాధ్యక్షులుగా ముర్తుజా, దాదు, జాకీర్ హుస్సేన్, సహాయ కార్యదర్శులుగా మదార్‌వలి, హుసేన్, ఖలీల్, బాబ్జాన్‌తో పాటు 20 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

పొలిటికల్ ఫీవర్..

ప్రజలకు చేరువయ్యేందుకు నేతల యత్నాలు

మొదలైన పాదయాత్రలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో పొలిటికల్ ఫీవర్ మొదలైంది. ఎన్నికల సమయం ఇంకా చాలా ఉన్నప్పటికీ ఇప్పటి నుంచి ప్రజలకు చేరవయ్యేందుకు నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఏదోఒక పేరుతో ప్రజల దగ్గరకెళ్లేందుకు కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పేరుతో అధికార వైసిపి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీనికి దీటుగా ప్రజా సమస్యలపై ప్రతిపక్ష టిడిపి ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. పాదయాత్ర పేరుతో టిడిపి నేతలు జనంలోకి వెళ్తుతున్నారు. రాప్తాడు, పుట్టపర్తి నియోజకవర్గాల్లో పాదయాత్రల పేరుతో జనంలోకి వెళుతున్నారు. ఉరవకొండలో బాదుడే బాదుడు పేరుతో టిడిపి కార్యక్రమాలు చేపడుతోంది. రాప్తాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి పరిటాల సునీత రైతు సమస్యల పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. కనగానపల్లి నుంచి ప్రారంభమైన యాత్ర కొనసాగుతోంది. రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందంటూ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి ధీటుగా అధికార వైసిపి అభివృద్ధి, సంక్షేమం పేరుతో కార్యక్రమాలు చేపడుతోంది. ఉద్యోగ మేళా అని, పరిశ్రమలు ఈ ప్రాంతానికి వస్తున్నాయంటూ హడావుడిని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి చేపడుతున్నారు. అయితే ఇవి ఇంకా కార్యరూపం దాల్చాల్సి ఉంది. ఇక పుట్టపర్తిలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కూడా పాదయాత్ర చేపడుతున్నారు. రైతాంగ సమస్యలపైనే ఈయన యాత్ర చేపడుతున్నారు. జిల్లా కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేయడంతోపాటు పరిశ్రమలు ఈ ప్రాంతానికి తీసుకొస్తున్నట్లు అధికార వైసిపి కార్యక్రమాలను చేపడుతోంది. ఉరవకొండ నియోజకవర్గంలో అక్కడి ఎమ్మెల్యే పిఎసి ఛైర్మన్ అయిన పయ్యావుల కేశవ్ రైతాంగ సమస్యలపై ఎప్పటికప్పుడు ఆందోళనలు రూపొందించే కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనికి ప్రభుత్వ వైఫల్యాలే కారణమని ప్రజల్లోకి తీసుకెళు న్నారు. హంద్రీనీవా నీళ్లు ఆపేసి రైతులకు నష్టం చేస్తున్నారని ఆందోళనలను టిడిపి చేత చేయించారు. దీనికి ధీటుగా అక్కడి ఇన్‌ఛార్జి అయిన విశ్వేశ్వరరెడ్డి స్పందిస్తున్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హంద్రీనీవాకు నీరు విడుదల చేయించామని చెబుతున్నారు. తాడిపత్రిలో వైసిపి, టిడిపి మధ్య ముందు నుంచి పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే విధంగా ఉంటోంది. ఇద్దరూ పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలతోపాటు, ఆందోళనలు సైతం చేపడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలతోపాటు, స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలను ఎత్తి చూపేందుకు అక్కడి తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ అయిన జెసి.ప్రభాకర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఆయన వల్లనే సమస్య అని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎత్తిచూపే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో నిత్యం ఈ నియోజకవర్గంలో ఉద్రిక్తత పరిస్థితులే కొనసాగుతూ ఉంటున్నాయి. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గడప గడపకూ కార్యక్రమాన్ని రెగ్యులర్‌గా చేపడుతున్నారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు వివరించడంతోపాటు నగరాభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు. ఇక్కడ మాత్రం టిడిపి అంత చురుగ్గా లేదనే చెప్పాలి. శింగనమలలోనూ వైసిపి గడప గడపకూ కార్యక్రమాలు చేపడుతుంటే టిడిపి అంతర్గతపోరుతో ముందుకెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. ధర్మవరంలో స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభం నుంచి గుడ్ మార్నింగ్ ధర్మవరం పేరుతో ప్రజల వద్దకు వెళ్తున్నారు. టిడిపి ఇన్‌ఛార్జిగా ఉన్న పరిటాల శ్రీరామ్ అప్పుడప్పుడు సమస్యలపై కొన్ని కార్యక్రమాలు చేపడుతున్నారు. తక్కిన నియోజకవర్గాల్లోనూ ప్రజలకు చేరవయ్యేందుకు నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రజల్లో ఎవరికి ఎంత బలముందని రాజకీయ పార్టీలు కూడా సర్వేలు నిర్వహిస్తున్నాయి. ఈ సర్వేల్లో తమ పేర్లు వచ్చే విధంగా చూసుకునేందుకు నేతలూ ప్రయత్నాలు చేస్తున్నారు.



పాదయాత్ర నిర్వహిస్తు్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ (ఫైల్ ఫొటో)

వసతి గృహాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

బీసీ వెల్ఫేర్ ఎంపవర్‌మెంట్ అధికారిణి కుషుబు కొఠారి

ప్రజాశక్తి-అనంతపురం



వసతి గృహాల్లో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బీసీ వెల్ఫేర్ ఎంపవర్‌మెంట్ అధికారిణి కుషుబు కొఠారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడుతూ జిల్లాలో 53 వసతి గృహాలు ఉండగా, ప్రీమెట్రిక్ 36 పోస్టుమట్రిక్, 17 వసతి గృహాలు ఉన్నాయన్నారు. ప్రీ మెట్రిక్‌లో 9 బాలికలు, 27 బాలురు హాస్టళ్లు,పోస్ట్ మెట్రిక్ లో 9 బాలికలు, 8 బాలుర వసతి గృహాలు ఉన్నాయన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో 4525 మంది, పోస్ట్‌మెట్రిక్‌లో 2370 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా మూడు డివిజన్లుగా విభజించి అధికారులు పర్యవేక్షణలో సమస్యలు రాకుండా చూస్తున్నట్లు తెలిపారు. తాడిపత్రి, అనంతపురం, కళ్యాణదుర్గం డివిజన్ల పరిధిలో సూపర్‌వైజర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, వసతి సమకూర్చే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు క్వార్టర్లలో డైట్ కాస్మోటిక్ సంబంధించిన నిధులను విడుదల చేసిందన్నారు. ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటి వరకు ఒక్కొక్క క్వార్టర్‌కు రూ.1,27,90,875 కోట్ల చొప్పున డైట్ నిధులు, రూ.20,52,600 లక్షల కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేసిందన్నారు. ఇదే క్రమంలో పోస్ట్మెట్రిక్‌లో రూ.2,79,97,700 కోట్లు డైట్ నిధులు, రూ.7,35,600 లక్షలు కాస్మోటిక్ ఛార్జీలను ఒక్కొక్క క్వార్టర్‌కు చొప్పున విడుదల చేసిందన్నారు. జిల్లాలో మొత్తంగా 36 ప్రభుత్వ బిల్డింగుల్లో 17 ప్రయివేట్ బిల్డింగుల్లో వసతి గృహాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాల్గవ విడత డైట్ కాస్మోటిక్ బడ్జెట్‌ను వచ్చే జనవరిలో విడుదల చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాదేవుల కింద దరఖాస్తులు ఆహ్వానం కోరిందని, అందులో ఇప్పటి వరకు బిసి 2, ఈబీసీ 4, కాపు 2 దరఖాస్తులు వచ్చాయన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు పోరాటాలు

మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభల్లో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మానవుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌క్లబ్ లో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు బిఎన్.సుబ్బన్న అధ్యక్షతన ఉమ్మడి జిల్లా కమిటీ 9వ మహాసభలను నిర్వహించారు. ఇందులో భాగంగా రాజ్యాంగ విలువలు– న్యాయ స్థానాల పాత్ర, విద్వేష రాజకీయాలు– ప్రజాస్వామ్యం, కోర్టు తీర్పులు– సామాజిక న్యాయం అంశాలపై చర్చించి పలు తీర్మాణాలు చేశారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుధ, ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటి సభ్యులు చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శ ఎ.రసూల్, శ్రీనివాసులు పాలనా వ్యవస్థలో కోర్టులు జోక్యం చేసుకుంటూ, ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నాయని తెలిపారు. సాక్షాల ఆధారంగా కాకుండా ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని దుర్మార్గమైన తీర్పులు ఇచ్చే ప్రమాదకరమైన సాంప్రదాయానికి కోర్టులు తెరతీశాయని తెలిపారు. రాజ్యంలో భాగమైన న్యాయ వ్యవస్థను కూడా ప్రశ్నించవచ్చన్నారు. న్యాయమూర్తులకు న్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా మాట్లాడే హక్కు ప్రజలకు ఉందని గుర్తు చేశారు. వాక్ స్వాతంత్ర్యంలో భాగంగా రాజ్యాంగం ప్రకారం కోర్టు ఇచ్చిన తీర్పులను విభేదించే హక్కు కూడా ప్రజలకు ఉందన్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బిఎన్.సుబ్బన్న, ప్రధాన కార్యదర్శిగా సత్యంబాబు, కోశాధికారిగా నరసింహమూర్తి, ఉపాధ్యక్షులుగా ఎ.శశాంకమౌళి, కార్యదర్శిగా కె.నటరాజ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎస్ఎం.బాషా, భాస్కర్, సుబ్బరాయుడు, నరేష్, మల్లిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం.బాషా, శశాంకమౌళి, సత్యం, పాణి, నటరాజ్, సబ్బరాయుడు, నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు



పుస్తకాన్ని విడుదల చేస్తున్న మానవహక్కుల వేదిక నాయకులు

అంగన్‌వాడీల సమస్యలపై ఐక్యంగా ఉద్యమిద్దాం



మాట్లాడుతున్న అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

విజయవంతంగా ముగిసిన అంగన్‌వాడీల జిల్లా మహాసభలు

రెండు జిల్లాల నూతన కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అంగన్‌వాడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో రెండు రోజుల పాటు శ్రీ అనంత షిరిడీ సాయినాథ్ కల్యాణమండపంలో నిర్వహించిన అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి అనంతపురం జిల్లా 7వ మహాసభలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల అధ్యక్షతన నిర్వహించిన మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీల వ్యవస్థను పటిష్ఠం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే రీతిలో వ్యవహరిచడం దుర్మార్గం అన్నారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో కోతలు విధిస్తూ, మరోపక్క ఎన్ఇపి అంటూ అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళం పాడేందుకు కుట్ర చేస్తున్నట్లు ఉందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి వేగంగా సంస్కరణలు అమలుచేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో అదే వేగం ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణాలో వేతనాలు పెంచి పిఆర్‌సి కూడా అమలు చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని విమర్శించారు. పైగా ప్రభుత్వమే సమస్యలు సృష్టించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. శాశ్వత ప్రాతిపదికన సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయకుండా ఇన్‌ఛార్జీల పేరుతో భర్తీ చేస్తుండటం అంగన్‌వాడీ మధ్య చీలిక తేవడమే అవుతుందన్నారు. ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అంగన్‌వాడీల సమస్యలపై మహాసభ తీర్మానాలు చేసిందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, పెన్షన్‌తో కూడిన రైటర్డ్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, బకాయి మెను ఛార్జీలు, టిఎ, గ్యాస్ బిల్లులు, సిబి ఈవెంట్ బిల్లులు చెల్లించాలని, అర్హులకు ఉద్యోగోన్నతి కల్పించాలని, మినీ సెంటర్లను జనాభాకు అనుగుణంగా మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని, వేధింపులు, తొలగింపులు ఆపాలని, రిజర్వేషన్లు అమలుచేసి శాశ్వత ప్రాతిపదికన సూపర్‌వైజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేస్తామని చెప్పారు. ఈ నెల 25, 26 తేదీల్లో గుంటూరులోని వెంకటేశ్వర కల్యాణమండపంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఇండియా యూనియన్ నేతలు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి నిర్వహించే న్యాయమైన పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తూ ప్రత్యక్షంగా ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, ఇఎస్.వెంకటేష్, శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శకుతల, శ్రీదేవి, సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, వినోద్, సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా కమిటీ ఎన్నిక

అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అనంతపురం జిల్లా కమిటీ అధ్యక్షులుగా కె.శకుంతల, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జె.రమాదేవి, జిల్లా కోశాధికారిగా వి.జమున, జిల్లా ఉపాధ్యక్షులుగా జ్యోతిలత, బేబి, పాతక్క, సహాయ కార్యదర్శులుగా కాత్యాయని, అశ్వర్థమ్మ, లావణ్య, రేష్మ, గౌరవాధ్యక్షులుగా ఎస్.నాగేంద్రకుమార్, మినీ వర్కర్స్ నుంచి లక్ష్మి, హెల్పర్స్ నుంచి రమాదేవిలను ఎన్నుకున్నారు.

శ్రీసత్యసాయి జిల్లా కమిటీ ఎన్నిక

అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ శ్రీసత్యసాయి జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పి.మాబున్నిషా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.శ్రీదేవి, జిల్లా కోశాధికారిగా సిఎస్.శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, దిల్షాద్, పార్వతమ్మ, లక్ష్మిదేవి, సహాయ కార్యదర్శులుగా లావణ్య, పద్మావతి, సుశీల పాటు 25 మందితో కమిటీ ఎన్నుకున్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించం

శ్రీసత్యసాయి జిల్లా ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా ఏర్పడిన నాటినుండి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా అదనపు ఎస్పీ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని 32 మండలాల్లోని పోలీస్ స్టేషన్లలో నేరాల రేటు పెరగకుండా ఎప్పటికప్పుడు కేసులను పరిశీలిస్తూ నిందితులకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా సమస్యలను గుర్తిస్తున్నామని చెప్పారు. వాటి పరిష్కారం కోసం అవగాహన కల్పించి శాంతి భద్రతలను కాపాడుతున్నామని తెలియజేశారు. ఆదివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెలిబుచ్చారు.

ప్రశ్న : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన ఫిర్యాదుల పరిష్కార మార్గాలేవి?

జవాబు : శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పడిన నాటి నుండి ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. జిల్లా నలుమూలల నుండి ఎంతోమంది ఫిర్యాదుదారులు సమస్యలను నేరుగా వచ్చి ఎస్పీ దృష్టికి తీసుకు వస్తున్నారు. వాటిలో కొన్నింటిని ఇక్కడే పరిష్కరిస్తున్నాం. మరికొన్నింటిని ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో పరిష్కారం చూపుతున్నాం. ప్రతివారం వందలోపు ఫిర్యాదుదారులు వస్తున్నారు. వారి సమస్యలను క్షుణ్ణంగా విని పరిష్కరిస్తున్నాం. కోర్టు పరిధిలో ఉన్న వాటికి పరిష్కారం సంబంధిత అధికారులకు సూచిస్తున్నాం. స్పందనకు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుని సమస్యలను విని పరిష్కారం చూపుతున్నాం.



ప్రశ్న : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై మీ చర్యలేమి ?

జవాబు : జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా పోలీసుల నిఘా పెంచాం. ఆక్రమ మద్యం, గుట్కా, రవాణాకు అడ్డుకట్ట వేశాం. కర్ణాటక సరిహద్దుల నుండి రాష్ట్రంలోకి ఎలాంటి అక్రమ రవాణా జరక్కుండా గట్టి చర్యలు చేపడుతున్నాం. పేకాట మట్కా, క్రికెట్ బెట్టింగులు రాయుళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. భూ దందాలు, గ్రూపులు, దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై కేసులు బనాయించి శిక్షలు విధిస్తున్నాం.

ప్రశ్న : జిల్లాలో కేసుల పరిష్కారానికి చర్యలేవి ?

జవాబు : జిల్లాలో వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసుల పరిష్కారం కోసం ప్రత్యేకంగా లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం నవంబర్ 11, 12 తేదీల్లో జిల్లాలో లోక్‌అదాలత్ ద్వారా పెద్ద మొత్తంలో కేసులు పరిష్కారం చేయనున్నాం. పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ పూర్తిచేసి, కోర్టులో త్వరగా నెంబర్ వచ్చేలా చర్యలు తీసుకొనేవిధంగా అధికారులకు సూచించాం. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసం ప్రజలకు అవగాహన కల్పించి వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టనున్నాం. దీని ద్వారా సదరు పోలీస్టేషన్లలో కేసులు పరిష్కారం కానున్నాయి.



ప్రశ్న : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు ఏమి?

జవాబు : శ్రీ సత్యసాయి జిల్లాలో శాంతి భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా గట్టి చర్యలు చేపడుతున్నాం. మహిళలపై జరిగే నేరాలను కట్టడిచేయడంతో పాటు నేరాల విచారణ వేగవంతం చేస్తున్నాం. పోక్సో తదితర కేసుల్లో అలసత్వం వహించకుండా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. నేరం చేసిన వారు ఎలాంటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారు, గుప్తనిధుల వేటగాళ్లు, భూ కబ్జాదారులు, ల్యాండ్ సెంటిమెంట్లు, అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుంటాం.



డాన్స్ పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

ఆకట్టుకున్న రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలు

గుత్తి : పట్టణంలోని స్పందన ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూర్‌బి, ఎపి రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు షేక్ రుకియా బేగంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి డాన్స్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి ఢీ ప్రోగ్రాం కొరియోగ్రాఫర్ మణికంఠ మాస్టర్, జబర్దస్త్ ఆర్టిస్టులు హరికృష్ణ లక్ష్మీనారాయణ, ఆర్ఆర్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు రవి, రాము, జెవివి మండల కార్యదర్శి పి.వెంకటరామిరెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, కెఎస్‌కె ట్యూషన్ల నిర్వాహకుడు కె.సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

సేపక్‌తక్రా క్రీడా జట్ల ఎంపిక

ఉరవకొండ : మండల పరిధిలోని ఆమిద్యాల ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం సేపక్‌తక్రా జిల్లా క్రీడా జట్లను ఎంపిక చేశారు. ఈపోటీల్లో దాదాపు 350 మంది క్రీడాకారులు పాల్గొనగా ఉమ్మడి అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు రవికుమార్, అంజన్, స్కూల్ గేమ్స్ జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్ ఎంపిక చేశారు. బాలుర విభాగంలో అమిద్యాల క్రీడాకారులు ప్రథమ స్థానం,ఉరవకొండ మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం క్రీడాకారులు ద్వితీయ స్థానం,మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం క్రీడాకారులు తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. బాలికల విభాగంలో వజ్రకరూర్ మండల పరిధిలోనే తట్రకల్లు క్రీడాకారులు ప్రథమ స్థానం, ఆమిద్యాల క్రీడాకారులు ద్వితీయ స్థానం,ఉరవకొండ క్రీడాకారులు తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ స్కూల్ ఛైర్మన్ రామాంజనేయులు, కోకో క్రీడా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.



పోటీలకు ఎంపికైన సెపక్‌తక్రా క్రీడాకారులు

అచ్చమైన భారతీయ రచయిత శాంతి నారాయణ



శాంతినారాయణను సన్మానిస్తున్న కవులు

ప్రజాశక్తి-అనంతపురం

వ్యట్టణాల్లో జీవిస్తున్నా పల్లె పరిమళాలు మరిచిపోని అచ్చమైన భారతీయ రచయిత శాంతినారాయణ అని పలువురు వక్తలు కొనియాడారు. శాంతినారాయణ వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ, ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రామిక వర్గ రచయిత, ప్రకృతి, ప్రపంచం, మనిషి తత్వాలతో ఎరిగిన రచయిత అన్నారు. అంతేగాకుండా చాలామంది రాయడానికి సంకోచించే సాంఘిక సంఘటనలు, సందర్భాల మీద నిర్భయంగా, నిజాయితీగా కథలు, నవలలు రాసిన మహోన్నత వ్యక్తి న్నారు. ఆయన రచనల్లో కల్పన తక్కువ.. వాస్తవికత ఎక్కువ ఉంటుందన్నారు. రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ రాగే హరిత రాజగోపాల్, కవి విమర్శకులు టి.రాజారామ్ మాట్లాడుతూ నిరంతరం సాహితీ సేద్యం చేస్తున్న శాంతి నారాయణ ముమ్ముందు ఇంకా ఎన్నో రచన చేయాలని కోరారు. శాంతి నారాయణ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామంలో.. కటిక పేదరికంలో పుట్టిన తాను తల్లిదండ్రులు, సమాజం ద్వారానే ఈస్థాయికి ఎదిగానన్నారు. తనను, తన సాహిత్యాన్ని గుర్తించి ఇంతటి అవార్డుతో గౌరవించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, అరసం జిల్లా అధ్యక్షులు బి.ఈశ్వర్‌రెడ్డి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బండి నారాయణస్వామి, ఎస్-ఎస్‌బిఎన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పిఎల్ఎన్ రెడి, ఏలూరు యంగన్న, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, నగరూరు రసూల్, ఓబిరెడ్డి, తన్నీరు నాగేంద్ర, సౌరపు గోవిందరాజులు, జన్నే ఆనంద్‌కుమార్, మిద్దె మురళీకృష్ణ, అనంత జాషువా హెచ్.నాగలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

'గడప గడపకూ'లో ఎంపి రంగయ్య, ఎమ్మెల్యే అనంత



మహిళతో మాట్లాడుతున్న ఎంపి రంగయ్య, ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని 16వ డివిజన్‌లో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, స్థానిక వైసిపి కన్వీనర్ సుఖేష్‌తో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మూడేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ బుక్‌లెట్లు పంపిణీ చేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలను అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. గతంలో ఓ పథకం అందాలంటే రెకమెండేషన్లు ఉండేవని, కానీ ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా కేవలం అర్హత ఉంటే చాలు ఇంటి వద్దకే పథకాలు అందుతున్న పరిస్థితి ఉందన్నారు. స్థానికంగా సమస్యల పరిష్కారం కోసం సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున నిధులు కేటాయించిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు ఎమ్మెల్యే అనంత దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



జిల్లా మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

గుంతకల్లు : గుంతకల్లు పట్టణంలో ఈనెల 23, 24వ తేదీల్లో నిర్వహించనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని హంపిరెడ్డి భవనంలో ఇందుకు సంబంధించిన ప్రచార గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో దళిత, గిరిజనులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్షత, అంటరానితనాన్ని రూపుమాపడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. అణగారిన సామాజిక తరగతులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. అంతేగాకుండా దళితుల రక్షణ కవచమైన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ స్టేషన్ బెయిల్ ఇవ్వాలని జీవో తీసుకురావడం దుర్మార్గమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాల్ని కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రభుత్వాలు దళితులకు భూ పంపిణీ చేయాలని, ఎస్సీ ఎస్టీలకు బ్యాక్‌లాగ్ పోస్టులు విడుదల చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, ఎస్సీ ఎస్టీలు అభివృద్ధికి కార్పొరేషన్ ద్వారా నిధులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలనే సమస్యల పరిష్కారానికి గుంతకల్లులో జరిగే కెవిపిఎస్ 6వ జిల్లా మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జగ్గిలి రమేష్, కోశాధికారి సూరి, సహాయ కార్యదర్శులు అరుణ్, ప్రసాద్, సభ్యులు ఎం.వీరన్న, లక్ష్మన్న, నాగన్న, సునీల్, గంగన్న, మల్లేష్, నాగభూషణం, పుల్లన్న పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

అనంతపురం : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు అధ్యాపకులకు నిర్వహించిన శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకూ పొట్రీ ట్రైనింగ్, ఫైనాన్షియల్ మార్కెట్స్ అనే అంశాల మీద నాలుగవ జోన్‌లోని ప్రభుత్వ కళాశాలలోని 120 మంది అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా కమిషనర్ పూల భాస్కర్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకున్న అధ్యాపకులు విద్యార్థులకు ఉపాధి లభించడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించాలని ఆదేశించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో తెలుసుకున్న విషయాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటట్లు బోధించి వారిలోని నైపుణ్యాలను మెరుగుపరిచి ఉపాధి అవకాశాలను సాధించేలా ప్రోత్సహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఇ అహ్మద్, అధ్యాపకులు శ్రీధర్, శేషారెడ్డి, అనంతరెడ్డి, లక్ష్మీనారాయణ, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో వైద్య, న్యాయ సేవాశిబిరం

రాయదుర్గం : పట్టణ పరిధిలోని రామకృష్ణ వృద్ధాశ్రమంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరంతోపాటు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.లావణ్య ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అవసరమైన న్యాయసేవలను వివరించారు. అనంతరం ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మేం ఎప్పటికీ ప్రజా సేవకులమే..!

ఘనంగా ప్రజాసంకల్ప పాదయాత్ర ఐదేళ్ల సంబరాలు



అనంతపురంలో కేక్ కోసి సంబరాలు చేసుకుంటున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతిపక్షంలో ఉన్నా.. అధికార పక్షంలో ఉన్నా తాము ఎప్పటికీ ప్రజలకు సేవకులుగానే ఉంటామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వైసిపి ప్రజాప్రతినిధులు, వైసిపి శ్రేణులు నగరంలో వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ఇప్పటికీ తమ హోదా మాత్రమే మారిందని, ప్రజలకు మేలు జరగాలన్న ఆలోచనలో మాత్రం మార్పు రాలేదన్నారు. తమపై విశ్వాసం ఉంచిన ప్రజలకు విధేయులుగా ఉంటామని స్పష్టం చేశారు. టిడిపి పాలనలో ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకునేందుకు జగన్ రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘ పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. 341 రోజుల పాటు 3648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమయ్యారని గుర్తు చేశారు. పాదయాత్రలో ఏ కష్టాలైతే తెలుసుకున్నామో వాటికి పరిష్కార మార్గాలుగా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. పరిపాలనలో నూతన ఒరవడిని సృష్టించినట్లు చెప్పారు. చదువుకు పెద్దపీట వేస్తూ అనేక సంస్కరణలు చేపట్టామన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరినీ చదివించే బాధ్యతను సిఎం జగన్ తీసుకున్నారని తెలిపారు.

ఉరవకొండ : నాడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఒక ప్రభంజనం అని వైసిపి నేతలు అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఉరవకొండలో పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబులేసు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి ప్రజల కష్టాలను తెలుసుకుని అనుగుణంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారన్నారు. అధికారంలోకి వచ్చాక హామీలన్నీ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి వన్నప్ప, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోవిందు, పిఏసిఎస్ ఛైర్మన్ వడ్ల షేక్షావలి, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున, ప్రభాకర్, ఎంపిటిసి ఈడిగా ప్రసాద్, కో అప్షన్ సభ్యులు పామిడి సలీమ్, పిఏసిఎస్ డైరెక్టర్ ప్రసాద్, నాయకులు ఓబన్న, బసవరాజు, మీనుగ ఎర్రిస్వామి, జోగి భీమన్న, చిన్న భీమా, జోగి హనుమంతు, మైనారిటీ విభాగం నాయకులు పామిడి జాకీర్, ఆసీఫ్, వడ్ల సలీమ్, రఫీక్, ఖాదర్, హోతూరు బాషా, బేల్దార్ శర్మస్, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు : రాజకీయాలకు అతీతంగా నవరత్నాల పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకోవాని సంకల్పించి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజల వద్దకే వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడంతోపాటు అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో 2019 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో 151 సీట్లతో సిఎం పదవిని అలంకరించారన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చి హామీలన్నీ అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా సచివాలయాలను తీసుకొచ్చి ప్రజల ముంగిటకే పాలనను అందిస్తున్నారన్నారు. విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలతో రైతులకు అండగా నిలిచారన్నారు. అలాగే వివిధ పథకాలతో ప్రజల మనస్సు చూరగొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపిలు బోయ రామాంజనేయులు, మన్నల వరలక్ష్మి, రవి, జడ్పిటిసి పసుపుల హేమావతి ఆదినారాయణ, రూరల్ జెడ్పిటిసి చంద్రశేఖర్, సొసైటీ మాజీ ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి, కొత్తపల్లి చిన్న కృష్ణారెడ్డి, రమణారెడ్డి, కేశవరెడ్డి, చెన్నారెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ చేపట్టిన పాదయాత్ర ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమావ వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమేష్, నాగరత్నమ్మ, సర్పంచులు, ఎంపిటిసిలు, డీలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ చేపట్టిన పాదయాత్ర ఐదేళుల పూర్తికావడంతో ఆదివారం మండల కేంద్రంలో వైసిపి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే జొన్నలగడ్డ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపిపి సునీత, సొసైటీ అధ్యక్షులు గువ్వల వెంకటరెడ్డి, జడ్పిటిసి భాస్కర్, సర్పంచి పార్వతి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, పూల నారాయణస్వామి, ముత్యాల సీనా, చికెన్ స్వామి, మానేరు కొండమ్మ, పరమేశ, రేకులకుంట లక్ష్మీనారాయణ, అమ్మవారిపేట రంగా, పసలూరు భయపరెడ్డి, మాజీ జెడ్పిటిసి కొండన్న, వైసిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గార్మెంట్ పరిశ్రమల ఏర్పాటుకు జగనన్నకాలనీలు అనుకూలం

రాప్తాడు నియోజకవర్గంలో స్థలాలను పరిశీలించిన 'గేర్' ప్రతినిధులు



'గేర్' ప్రతినిధులకు స్థలాలను చూపుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి

ప్రజాశక్తి-అనంతపురం

జగనన్న కాలనీలు గార్మెంట్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయనిగార్మెంట్స్ ఎక్స్‌పోర్ట్ అసోసియేషన్ ఆఫ్ రాజస్థాన్ (గేర్) డైరెక్టర్లు స్పష్టం చేశారు. ఆదివారం జిల్లాకు వచ్చిన వారు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డితో కలిసి రాప్తాడు నియోజకవర్గంలోని పలుచోట్ల స్థలాలు, జగన్న కాలనీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. జగనన్న కాలనీల్లో నివాసాలు ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి జగనన్న కాలనీని గార్మెంట్ క్లస్టర్ మార్చబోతున్నామన్నారు. ఇదే విషయాన్ని గేర్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా చెప్పామన్నారు. గార్మెంట్ పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు కూడా జారీ చేశారు. ఇందులో భాగంగానే ఆలమూరు లేఔట్ వద్ద ఉన్న 60 ఎకరాల ప్రభుత్వ భూమిని చదును చేసి వారికి అప్పగించనున్నట్లు తలెఇపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఎపిఐఐసి ఇండస్ట్రియల్ అధికారులతో ఇప్పటికే మాట్లాడారాన్నారు. అలాగే ఆలమూరు లేఅవుట్ సమీపంలో నిర్మాణం జరుగుతున్న తోపుదుర్తి మహిళ సహకార పాల డెయిరీ గురించి 'గేర్' ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కిరణ్ మోడ్స్, సేవాపతి ఇంప్లెక్స్, ఎక్తా ఫ్యాషన్స్, శిల్పాయన్ డెకార్, నామ్స్ ఓవర్సీస్, ఆర్ టెక్స్టైల్స్, రెయిన్బో టెక్సాబ్ ప్రైవేట్ లిమిటెడ్, సార్క్ ఒరిజినల్, గుడ్విల్ ఇంపెక్స్ లిమిటెడ్, పవన్ గు ఎంటర్ప్రైజస్, ఆగమ్ ఫ్యాషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సవి ఎక్స్‌పోర్ట్ కంపెనీ ప్రతినిధులు, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన వారికి పండ్లు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం : శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ ఝాన్సీ లక్ష్మీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీచైతన్య పాఠశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా శ్రీచైతన్య పాఠశాలల ఎజిఎం సుబ్బారెడ్డి కేక్ కోసి పంచిపెట్టారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 150 మందికిపైగా రక్తదానం చేశారు. ఈ కళాశాలలు, పాఠశాలలకు చెందిన ప్రిన్సిపళ్లు, జోనల్ కోఆర్డినేటర్లు, డీన్‌లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

8న పప్పూరు రామాచార్యుల జయంతి సభ

అనంతపురం : స్వాతంత్ర్య సమరయోధులు పప్పూరు రామాచార్యుల జయంతి సభను ఈనెల8న మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు రాయలసీమ సాంస్కృతిక వేదిక సమన్వయకర్త, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత అప్పిరెడ్డి హరినాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతకుముందు ఉదయం తొమ్మిది గంటలకు జడ్జి బంగ్లా వద్ద ఉన్న రామాచార్యుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంత చైతన్యం కోసం జీవితాంతం కృషి చేసి, శ్రీబాగ్ ఒప్పందంలో కీలక పాత్రపోషించిన రామాచార్యులు నేటి తరం స్మరించుకోవాలని కోరారు.

రాజశేఖర్‌రెడ్డిని పరామర్శించిన తరిమెల కోనారెడ్డి



రాజశేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కోనారెడ్డి

శింగనమల : మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రాజశేఖర్‌రెడ్డిని తరిమెల కోనారెడ్డి ఆదివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి వచ్చిన రాజశేఖర్‌రెడ్డిని కోనారెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్లుమడి ఓబిరెడ్డి, గుమ్మేపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, గొల్ల రెడ్డి, పట్రా రాజు, గవ్వల శంకర్, గవ్వల మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

శింగనమల : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం మండలం కొరివిపల్లె గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ టిడిపి బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కూళ్లాయప్ప, పార్లమెంటు రైతు విభాగం కార్యదర్శి నాగేశ్వర్‌రెడ్డి, నాగ సుబ్బరాయుడు, దండు ఆదినారాయణ, వి.జయన్న, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరుశురాం, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, డి.నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

శింగనమల : ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ప్రభాకర్, యశోద కుటుంబానికి ముక్కోటి అంబికా సేవా ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ దంపెట్ల శివ ఆదివారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న సుంకులమ్మ ఆలయానికి గ్రానైట్ బండలు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ మాధురి, జిల్లా కోఆర్డినేటర్ రామాంజనేయులు, జనసేన నాయకులు తోట ప్రకాష్, రవి, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో సినిమా చిత్రీకరణ



సినిమాలో నటిస్తున్న నటులు

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్‌లో ఆదివారం 'కొంగవాలు కత్తి' అనే సినిమా షూటింగ్ జరిగింది. ఈ సినిమాకు కథ, మాటలు, పాటలు, సంగీతం, నిర్మాణం, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం డాక్టర్ మాస్టర్‌జి వహిస్తున్నారు. ఇందులో భాగంగా రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ పార్కు వద్ద షూటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.వెంకటేశ్వర్లురెడ్డి, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల నాగభూషణం, నాయకులు సంజీవరాజు, బి.వెంకట కొండయ్య, ఓబులేసు, పాత్రికేయుడు గద్దల మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఉరవకొండ : ఆటో ప్రమాదంలో మృతిచెందిన విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన భోగాల మల్లికార్జున కుమారుడు వంశీ (19) కుటుంబాన్ని ఆదివారం వైసిపి నాయకులు పరామర్శించారు. ముందుగా ఉరవకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాలపల్లి సర్పంచి లెజెండ్, మోదుపల్లి రామాంజనేయులు, విడపనకల్ వైస్ ఎంపిపి మోదుపల్లి సునీతారాణి, వార్డ్ మెంబర్ మోదుపల్లి బాబు, వైసిపి నాయకులు బ్యాంక్ ఓబులేసు, తిప్పయ్య, బసవరాజు, మీనుగా ఎర్రిస్వామి, శంకరయ్య, వెలిగొండ ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు నెరవేరిన తారురోడ్డు కల



సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఎర్రగుడివాసులు

బెలుగుప్ప : మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామస్తుల కల నేటితో నెరవేరింది. గ్రామానికి తారు రోడ్డు వేయాలని స్థానికులు ఎన్నో ఏళ్లుగా ఎంతోమందికి విన్నవించారు. అయినా పట్టించుకోలేదు. వైసిపి అధికారంలోకి రాగానే సమస్యను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో రూ.1.45 కోట్లతో తారు రోడ్డు మంజూరు చేయించినట్లు స్థానికులు తెలిపారు. ఈమేరకు ఆదివారం గ్రామంలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇందుకు సహకరించిన విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపి తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ప్రకాష్‌రెడ్డి, నాయకులు శివానంద, నరిగన్న, ఎర్రిస్వామి, రఘురాములు, గోవిందప్ప, పోతన్న, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల అవగాహన సదస్సు

వజ్రకరూరు : వజ్రకరూరు గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయ అధికారిణి మునెమ్మ అధ్యక్షతన ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి రమ మాట్లాడుతూ గ్రంథాలయాల సేవలను ప్రజలకు వివరించాలన్నారు. నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే ధ్యేయంగా పౌర గ్రంథాలయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తోందన్నారు. నవంబర్ 14 నుంచి 20 వరకు వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను సర్పంచ్ మోనాలిసా కోరారు. అనంతరం ఇందుకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మన్యం ప్రకాష్, మండల కార్యదర్శి రాజు, అంతర్జాతీయ సేవా భారత్ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున, ఉపాధ్యాయుడు మహబూబ్ బాషా, అల్లా ప్రకాష్, వలి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటశేఖర్

పుట్లూరు : సిఐటియు అనుబంధ సంఘం అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా వి.వెంకటశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ నాయకులు అభినందనలు తెలిపారు.